# Conducted Cancer Awareness & Free Checkup Camp by Sri Venkateswara Institute of Medical Sciences (SVIMS)-Tirupati at Dravidian University

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో స్విమ్స్ ఆధ్వర్యంలో పింక్ బస్సు ద్వారా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం విజయవంతం

తేది:27.01.2020

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆస్పత్రి, తిరుపతి డైరెక్టర్ మరియు వైస్-ఛాన్సలర్ డా.బి.వెంకగమ్మ వారి సహకారంతో సోమవారం ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మహిళల కోసం ప్రత్యేకంగా పింక్ బస్సు ద్వారా నిర్వహించిన ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం విజయవంతమైంది. ఉదయం 10.30 గంటలకు ద్రావిడ విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి గారు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఉచిత క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరంలోని పింక్ బస్సు రిబ్బన్ కట్ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ద్రావిడ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ **ఆచార్య జి.లోకనాథరెడ్డి** గారు మాట్లాడుతూ... పింక్ బస్సు ద్వారా మహిళల కోసం క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ క్యాంపును చిత్తూరు జిల్లా మరియు ఇతర జిల్లాల్లో నిరంతరంగా ఇప్పటి వరకు 50 క్యాంపులు నిర్వహించి దాదాపు 6వేల మంది మహిళలకు క్యాన్సర్ వ్యాధి పట్ల అవగాహన మరియు వ్యాధి నిర్ధారన పరీక్షలు ఉచితంగా నిర్వహించడం హర్షణీయమన్నారు. ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకము) ఆధ్వర్యంలో 51వ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ క్యాంపును నిర్వహించతం ఆనందంగా ఉందన్నారు. ప్రతి స్త్రీ తన యొక్క ఆరోగ్యాన్ని పరీక్షించుకోవడం వలన కుటుంబ సభ్యులందరి ఆరోగ్యాన్ని కాపాడేందుకు వీలవుతుందన్నారు. ఒక మహిళ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటే తన కుటుంబ సభ్యులందరూ ఆరోగ్యంగా ఉన్నట్లే అని తెలియజేశారు. ఈ క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను 40 సంవత్సరాలుదాటిన ప్రతి మహిళ సంవత్సరానికోసారి పరీక్షించుకోవాలన్నారు. మహిళల్లో ముఖ్యంగా రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధిని నిర్ధారించుకోవాలని, మొదటి 2 దశల్లోనే గుర్తిస్తే వ్యాధిని 100 శాతం నివారించవచ్చని తెలిపారు. మూడు, నాలుగు దశల్లో గురిస్తే వ్యాధి నివారణ శాతం తక్కువగా ఉంటుందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా స్విమ్స్ వారు ఎంతో శ్రమించి బహుదూరం ప్రయాణించి ఈ అవకాశాన్ని మన ఊరి వద్దకే వచ్చి నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని అడగగానే వెంటనే ఆమోదం తెలిపి ఈ బస్సును ఇక్కడకు పంపి గ్రామీణ ప్రాంత మహిళలను ఆరోగ్యం ఉంచడమే ధ్యేయంగా ఈ అవకాశాన్ని ఇచ్చిన స్విమ్స్ డైరెక్టర్ డా.బి.వెంగమ్మ గారికి ప్రత్యేకంగా తన యొక్క కృతజ్ఞతలు తెలిపారు.

ద్రావిడ విశ్వవిద్యాలయ కులసచివులు **ఆచార్య టి.అనురాధ** గారు మాట్లాడుతూ... ప్రతి ఒక్క మహిళ ఉచిత క్యాన్సర్ వైద్య నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. స్విమ్స్ వారి ఇలాంటి బృహత్తర కార్యక్రమం చేపట్టి ఎంతో మంది మహిళల్లో క్యాన్సర్ వ్యాధి పరీక్షలు నిర్వహిస్తూ అవగాహ కార్యక్రమం నిర్వహించడం పట్ల స్విమ్స్ డైరెక్టర్ గారికి, వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ **డా.ఎస్.చిన్నరెడ్డయ్య** మాట్లాడుతూ... క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలంటే చాలా వ్యయంతో కూడుకుని ఉంటుందన్నారు. ఇలాంటి క్యాంపులను

నిర్వహించాలన్న సదుద్దేశంతో ఎన్ఎస్ఎస్ విభాగం ద్వారా ముమ్ముందు మరెన్నో వైద్య సదుపాయాలను ఏర్పాటు చేసి వర్శిటీ పరిసర గ్రామీణ ప్రజలకు చేరవేస్తామన్నారు. మహిళల యొక్క ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఇలాంటి క్యాంపులుమరిన్ని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసేందుకు సహాయ సహకారాలు అందించిన వైస్–ఛాన్సలర్ ఆచార్య జి.లోకనాథరెడ్డి గారికి, రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ గారికి, స్విమ్స్ డైరెక్టర్ డా.బి.వెంగమ్మ, ఇతర సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

ద్రావిడ విశ్వవిద్యాలయంలో పింక్ బస్సు స్క్రీనింగ్ కార్యక్రమంలో దాదాపు 200 మంది మహిళలకు ఓరల్ పరీక్షలు, మామోగ్రఫీ, అల్ట్రాసౌండ్, పాప్స్మియర్ పరీక్షలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.వి.గోపాల్, డా.కేశవమూర్తి, డా.మెర్సీజ్యోతి, డా.శ్రీప్రియ, పిఆర్ఓ డా.పి.మురళీక్రిష్ణారెడ్డి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బోధన,బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్విమ్స్ వైద్య సిబ్బంది డా.మేఘన, డా.బ్యూలా, డా.హన్నా హర్షిత, డా.చైతన్యభాను, అసిస్టెంట్ డైరెక్టర్ (పిఆర్) వి.రాజశేఖర్, కె.అమరేంద్రరావు, నర్సింగ్ సిబ్బంది యశోద, ట్యూటర్ మేరి, స్విమ్స్ రేడియాలజి సర్జికల్ ఆంకాలజి, గైనకాలజి మరియు యంబిబిఎస్, బిఎస్సీ నర్సింగ్ విద్యార్థినీలు పాల్గొన్నారు.




జాతీయ సేవా పథకం (NSS)
ద్రావిడ విశ్వవిద్యాలయం
స్థలం: ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
ముఖ్య అతిథి
NSS సమన్వయకర్త







జాతీయ సేవా పథకం (NSS)
ద్రావిడ విశ్వవిద్యాలయం
శ్రీనివాసవనం, కుప్పం - 517 426
ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం
ముఖ్య అతిథి
జి.లోకనాథ రెడ్డి
ఉపాధ్యక్షులు
విశ్వవిద్యాలయం, కుప్పం
తేది: 27.01.2020
ఎస్.జయరామ రెడ్డి
NSS సమన్వయకర్త
విశ్వవిద్యాలయం, కుప్పం


Tirumala Tirupati Devasthanams
SRI VENKATESWARA INSTITU

